

2లో

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

కలెక్టర్ తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 49 సోమవారం | 14 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




# రణరంగం

- ఉద్రిక్తంగా జీడబ్ల్యూఎంసీ ముట్టడి
- భారీగా పోలీసుల మోహరింపు
- బల్దియా కార్యాలయానికి రెండంచెల భద్రత
- దుకాణాలు, హొటళ్లు బంద్ చేయించిన పోలీసులు
- అర్ధరాత్రి నుంచే కాంగ్రెస్ నేతల అరెస్ట్



లోపలి పేజీల్లో...



వరంగల్‌లో కర్ఫ్యూ వాతావరణం కనిపించింది. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలతోపాటు గ్రేటర్‌లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను ఎండగడుతూ సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ పార్టీ పిలుపిచ్చింది. ఈ నేపథ్యంలో బల్దియా కార్యాలయాన్ని పోలీసులు నాకాబంధి చేశారు. కార్యాలయానికి వచ్చే దారులన్నింటినీ మూసివేశారు. తెల్లవారు జామునుంచే గ్రేటర్ ప్రధాన కార్యాలయం పరిసరాల్లోని హొటళ్లు, జిరాక్స్ సెంటర్లు, ఇతర వ్యాపార సంస్థలన్నింటినీ మూయించారు. పోలీసులు అధిక సంఖ్యలో మోహరించడంతో ఎంజీఎం సెంటర్ లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బల్దియా కార్యాలయంవైపు చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు, పార్టీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. అడ్డుకుంటున్న పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలుచేశారు. దీంతో పరిసరాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కనిపిస్తే చాలు ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేశారు. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

## సుద్దముక్కపై భారతదేశ పటం





మండల కేంద్రాల్లోని సిద్ధార్థ గురుకుల విద్యాలయానికి చెందిన ఉపాధ్యాయురాలు కాచవరపు సంధ్య సుద్ద ముక్కపై 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారతదేశ పటంతో పాటు తిరంగా జెండా చెక్కి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అద్భుతమైన కల ప్రదర్శించిన సంధ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, జక్కుల జగదీశ్వర్, వైనాల రాజు, విష్ణు, గణేష్, వల్ల వేణు, వీరాచారి, వెంకటేశ్వర్లు, నవీన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, చెన్నారావుపేట



8లో

## ఘనంగా కాకతీయ వైభవ కీర్తి పురస్కారాలు

ఇరవై మందికి జాతీయ అవార్డులు



8లో

## మతోన్మాదులకు బీఆర్ఎస్ అండ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు